విద్యుత్ సమస్యలు ఉంటే 1912కు ఫిర్యాదు చేయండి

- ఎన్‌డీసీసీఎల్ టెక్నికల్ డివిజనల్ ఇంజినీర్ రమేశ్

రైతులకు అవగాహన కల్పిస్తున్న డీఈ రమేశ్

కోటగిరి, ఫిబ్రవరి 7 : గృహ అవసరాలు, వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫిర్యాదు చేయాలని ఎన్‌డీసీసీఎల్ టెక్నికల్ డివిజనల్ ఇంజినీర్ రమేశ్ తెలిపారు. మండల కేంద్రంలో పొలంబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ట్రాన్స్‌ఫార్మర్, ప్రభుత్వ సబ్సిడీ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏడీ నగేశ్, కోటగిరి ఏఈ బుచ్చిబాబు, లైన్‌మన్ వైద్యనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

పోతంగల్, ఫిబ్రవరి 7 : మండలంలోని కారేగాంలో సంజీవని దవాఖాన సౌజన్యంతో హెల్త్ ప్లస్ ఫార్మసీ, మెడికల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ ఇంతియాజ్ బేగం 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి క్యాకప్ప, ప్రభాకర్ పాల్గొన్నారు.

యూజీసీ ముసాయిదాను వ్యతిరేకిస్తున్నాం

- టీయూ రిజిస్ట్రార్ ద్వారా గవర్నర్‌కు లేఖ

ఇందల్వాయి, ఫిబ్రవరి 7 : ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా, రాజ్యాంగ హక్కులను కాలరాసేలా కొత్తగా తయారుచేసిన యూజీసీ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు గవర్నర్ (చాన్స్‌లర్)కు పంపాలని కోరుతూ టీయూ రిజిస్ట్రార్‌కు శుక్రవారం లేఖ అందజేశారు. యూనివర్సిటీల పీహెచ్‌డీ ప్రవేశాల్లో సెట్, నెట్‌ను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, యూజీసీ నిబంధనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీయూ నాయకులు ప్రిన్స్, దేవిక, అక్షయ్, రాకేశ్, హుస్సేన్, రోహిత్, తిరుపతి పాల్గొన్నారు.

ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలి

ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి

ఇందల్వాయి, ఫిబ్రవరి 7 : తల్లిదండ్రులు ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా ఉన్నత చదువులు చదివించాలని ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి సూచించారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పడావోపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఆడపిల్లలను పురుషులతో సమానంగా పెంచి, అన్ని రంగాల్లో ముందుండే విధంగా చూడాలన్నారు. బాల్యవివాహాలు చేయడం ద్వారా కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శోభ, సునీత, ప్రిన్సిపాల్ పద్మజ, చైల్డ్ లైన్ సూపర్‌వైజర్ భీంసింగ్, ఉపాధ్యాయులు స్వప్న, రంజిత్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

బస్సులో విద్యార్థుల ఇక్కట్లు

- చిక్కడ్‌పల్లి, రాణంపల్లికి ఒకే బస్సు సర్వీసు
- కిక్కిరిస్తున్న ప్రయాణికులు
- నిలబడే ప్రయాణిస్తున్న విద్యార్థినులు

ప్రయాణికులతో కిక్కిరిసిన రాణంపల్లి – చిక్కడ్‌పల్లి బస్సు, నిలబడే ప్రయాణిస్తున్న విద్యార్థినులు

రుద్రూర్, ఫిబ్రవరి 7 : మండలంలోని చిక్కడ్‌పల్లి – రాణంపల్లి వెళ్లే ఆర్టీసీ బస్సులో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదు. చిక్కడ్‌పల్లి, రాణంపల్లి రెండు గ్రామాలకు ఒకే బస్సు సర్వీసు రోజుకు రెండు ట్రిప్పులు మాత్రమే నడుపుతున్నారు. రెండు గ్రామాలకు చెందిన ప్రయాణికులతోపాటు విద్యార్థులతో బస్సు పూర్తిస్థాయిలో నిండిపోగా.. అదనంగా పోతంగల్, కోటగిరి ప్రయాణికులు కూడా ఇదే బస్సులో ఎక్కడంతో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు.

తూతూమంత్రంగా దుకాణాల తనిఖీ

దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి7: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న దుకాణాల్లో ప్లాస్టిక్ వాడుతున్నారనే సమాచారంతో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానన్ సిబ్బందితో కలిసి శుక్రవారం తనిఖీలు చేపట్టారు. దుకాణదారులు ప్లాస్టిక్ వాడితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్లు సరఫరా చేసే ఏజెన్సీలను వదిలేసి చిన్నచిన్న దుకాణాలను తనిఖీచేస్తూ అధికారులు చేతులుదులుపుకొంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కవర్లను సరఫరా చేసే దుకాణాల్లో తనిఖీలు చేపట్టి వాటిని స్వాధీనం చేసుకుంటే ప్లాస్టిక్ రహిత ఆర్మూర్‌గా పట్టణాన్ని మార్చవచ్చని ప్రజలు అంటున్నారు.

ఏబీసీ సెంటర్‌కు కుక్కల తరలింపు

కుక్కను వల సాయంతో పట్టుకున్న కూలీలు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి7: పట్టణంలోని పలు కాలనీల్లో కుక్కలను పట్టుకొని అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్‌కు తరలించినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు శుక్రవారం తెలిపారు. పట్టణంలోని పలు వార్డుల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని మున్సిపల్ కమిషనర్‌కు రాజకీయ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, ప్రజలు ఇటీవల విన్నవించారు. కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాలని కోరారు. అధికారులు స్పందించి ఏబీసీ సెంటర్‌కు తరలిస్తున్నారు. కుక్కలకు బర్త్ కంట్రోల్ సెంటర్‌లో చికిత్స చేసి వాటిని మళ్లీ యథాస్థానంలోనే వదిలి వేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కంఠేశ్వర్/శక్కర్‌నగర్/ నవీపేట/ ఎడపల్లి, ఫిబ్రవరి 7 : జిల్లాకేంద్రంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టౌన్–2 ఏడీఈ ప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.
బోదన్ సబ్ డివిజన్ పరిధిలోని ఊట్‌పల్లి, ఎరాజ్‌పల్లి, పెగడపల్లితోపాటు రెంజల్ మండల కేంద్రం, ఎడపల్లి మండలంలోని ఏఆర్‌పీ క్యాంపు గ్రామంలో శనివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. నవీపేట మండలంలోని జన్నేపల్లి, యంచ 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్(ఏడీఈ) ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 7 : బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముస్లింలను బీసీల్లో చేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో బీసీ ఓట్ల కోసం కాంగ్రెస్ పెద్ద డ్రామా చేస్తున్నదని అన్నారు. రేవంత్ మంత్రివర్గం మతిలేని చేష్టలు చేస్తున్నదని విమర్శించారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 7: నగరంలోని ఎల్లమ్మగుట్ట ప్రాంతంలోని ఓ ప్రైవేటు వెంచర్‌లో వాచ్‌మన్‌గా పనిచేసే ర్యాపని శంకర్ (58) ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫోర్త్ టౌన్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. నవీపేట మండలం పొతంగల్ గ్రామానికి చెందిన శంకర్ కూతురు పెండ్లి చేయడంతోపాటు ఇల్లు కట్టాడు. అప్పు పెరిగిపోవడంతో వాటిని చెల్లించలేక రెండు రోజుల క్రితం వెంచర్‌లో పురుగుల మందు తాగాడు. స్థానికులు చికిత్స కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించగా శుక్రవారం మృతిచెందాడు. మృతుడి భార్య నర్సుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

టైలరింగ్ శిక్షణ ప్రారంభం

పొతంగల్, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలో సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో 35 మంది మహిళలకు కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. నిర్వాహకుడు రమేశ్ మాట్లాడుతూ.. శిక్షణ 40 రోజులు ఉంటుందని, శిక్షణ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనర్ లక్ష్మీప్రసన్న, మహిళలు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురికి జైలు శిక్ష

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 7 : నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా మద్యం తాగి వాహనాలు నడిపిన 17 మందిపై కేసులు నమోదు చేశారు. వారికి ట్రాఫిక్ సీఐ ప్రసాద్ శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించి, కోర్టులో హాజరు పర్చారు. ఖానాపూర్ గ్రామానికి చెందిన టి.సంతోష్, షేక్ సయీద్, అనిల్, మిట్టపల్లికి చెందిన సిర్నాపల్లి అనిల్, గౌతంనగర్ కు చెందిన విఠోబా, డిచ్‌పల్లికి చెందిన షేక్ ఇమామ్ అలీకి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం శుక్రవారం తీర్పు చెప్పారని సీఐ తెలిపారు.

పొలంలో పనిచేస్తూ గుండెపోటుతో కూలి మృతి

రుద్రూర్, ఫిబ్రవరి 7 : వర్ని మండలంలోని శ్రీనగర్ గ్రామానికి చెందిన గుంటూరు కోటేశ్వరరావు (60) కూలీ పని చేస్తూ మృతి చెందాడు. మేక వెంకటేశ్వర్‌రావు వద్ద వ్యవసాయ కూలీగా 10 సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. గురువారం సాయంత్రం పొలంలో పని చేస్తున్న సమయంలో గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడి కుమారుడు సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రెండో స్పెల్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఇంటర్ విద్యాధికారి రవికుమార్

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 7 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో నేటి (శనివారం) నుంచి నిర్వహించే రెండో స్పెల్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేశామని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని వెక్టార్ జూనియర్ కళాశాల, ఎస్ఆర్ జూనియర్ కళాశాల, సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో ప్రాక్టికల్ పరీక్షల తీరును శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయొద్దీన్ అస్లాం, కనక మహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు.

కేజీబీవీలో విద్యార్థినులకు వైద్యపరీక్షలు

మోర్తాడ్, ఫిబ్రవరి 7: స్థానిక కేజీబీవీలో శుక్రవారం విద్యార్థినులకు డాక్టర్ హసీనా, సూపర్‌వైజర్ మారుతి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పాఠశాలలోని వంట గదిని పరిశీలించారు. కూరగాయలు, పప్పులు, వంటపాత్రలను పరిశీలించారు. విద్యార్థినులకు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. ఏఎన్ఎం స్వరూప, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

10న అల్బెండజోల్ మాత్రల పంపిణీ

మోర్తాడ్, ఫిబ్రవరి 7: ఈనెల 10న మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను వేయాలని కమ్మర్‌పల్లి పీహెచ్‌సీ డాక్టర్ నరసింహస్వామి సూచించారు. శుక్రవారం కమ్మర్‌పల్లి పీహెచ్‌సీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10న 19 ఏండ్లలోపు వారికి అల్బెండజోల్ మాత్ర వేయాలని, మిగిలిన వారికి తిరిగి ఈనెల 17న వేయాలని సూచించారు. సమావేశంలో సూపర్‌వైజర్ మారుతి, మహేందర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నిజామాబాద్ శాఖ
జవహర్ రోడ్, నిజామాబాద్-503001,
మొబైల్ నెం.6304903799
ఇ-మెయిల్ ఐడి: bmhyde0818@centralbank.co.in

అనుబంధం-IV-A
(రూల్ 8(6)కు నిబంధన చూడండి)
స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం నిమిత్తం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 6(2)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా–సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు),గ్యారంటార్(లు) మరియు తనఖాదారు(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఆస్తికి సంబంధించి రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

క్ర.సం	బ్రాంచి పేరు & అకౌంట్ / బ్రాంచి కార్యాలయం-నిజామాబాద్	సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు మరియు ఆస్తి యజమాని	డిమాండ్ నోటీస్ తేది / బకాయి మొత్తం / స్వాధీనత తేది	రిజర్వు ధర / బయానా / బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేది మరియు సమయం / బయానా చెల్లింపు తేది మరియు సమయం
1	1) శ్రీ కట్‌పల్లి లక్ష్మీకాంత్ రెడ్డి తండ్రి కె.జనార్దన్ రెడ్డి, 2) శ్రీమతి కట్‌పల్లి సుభాషిని భర్త కట్‌పల్లి లక్ష్మీకాంత్ రెడ్డి	బ్యాంకుకు ఈక్విటబుల్ తనఖా క్రింద, కట్‌పల్లి లక్ష్మీకాంత్ రెడ్డి తండ్రి కె.జనార్దన్ రెడ్డి పేరున (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం.9572/2006), నిజామాబాద్, నిజామాబాద్ జిల్లా, కోటగల్లి వద్ద గల, మున్సిపల్ కొత్త నెం.లు (3-4-341 & 344) మరియు పాత నెం.(3-3-147) కలిగిన ఖాళీ ప్రదేశంతో ఆర్‌సిసి రూఫ్ మరియు సి.టి.రూఫ్ ఇంటి ఆస్తి యావత్తు, మొత్తం ఏరియా: (495.44) చ.గజాలు లేదా (414.60) చ.మీటర్లు, సరిహద్దులు: ఉత్తరం: భూమన్న మరియు ఇతరుల ఇల్లు దక్షిణం: రాజన్న ఇల్లు, తూర్పు: 30'-0'' వెడల్పు రోడ్, పడమర: కామన్ దారి.	02-11-2018	రూ. 9450000.00 (తొంబై నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)	10-03-2025 మ.12.00 గం.నుండి సా.04.00 గం.మధ్య 10 నిమిషాల ఆటో పొడిగింపులతో
			రూ.11599074.00 ప్లస్ దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలు 22-01-2025 నుండి వర్తింపుతో	రూ. 945000.00 (తొమ్మిది లక్షల నలభై ఐదు వేల రూపాయలు మాత్రమే)	04-03-2025 (ఉ.10.00 గం.) నుండి 10-03-2025 (మ.3.00 గం.)వరకు
			21-01-2019	రూ.10000 (పది వేల రూపాయలు మాత్రమే)	ఆస్తి తనిఖీ 03-03-2025 ఉ.10.00 గం. నుండి మ. 2.00 గం.మధ్య

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు)/తనఖాదారు(ల) నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** (ఫర్నీచర్/ఫిక్చర్/స్టాక్స్/చరాస్తులు మినహా) ప్రాతిపదికన వెబ్‌పోర్టల్ (https://ebkray.in) ద్వారా 10.03.2025న విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా మరియు ఇతర వివరాలు దిగువ పట్టికలో తెలియజేయబడినవి. అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ www.centralbankofindia.co.in లో ఏర్పాటు చేయబడిన లింకును చూడండి.
బయానా దాఖలుకు చివరి తేదీ: 10-03-2025.

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.క్ర.సం

ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుటకు కాగోరు బిడ్డర్లు ముందుగానే సర్వీస్‌ప్రొవైడర్ https://ebkray.in/eauction-psb/bidder-registration తో వారి వివరాలను నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవలెను. కాగోరు బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్పు చేసుకోవలెను. బిడ్డరు ఎడ్యుకేషనల్ వీడియోల కొరకు https://ebkray.in దర్శించండి. అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు బ్యాంక్ వెబ్‌సైట్ **www.centralbankofindia.co.in**లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను చూడండి.
బిడ్డరు వెబ్‌సైట్ https://ebkray.in/eauction-psb/bidder-registration పై నమోదు చేసుకోవాలి మరియు KYC డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయవలెను మరియు సర్వీస్ ప్రొవైడర్‌చే KYC డాక్యుమెంట్ల వెరిఫికేషన్ తర్వాత వెబ్‌సైట్ (https://ebkray.in)లో ఏర్పాటు చేయబడిన సూచనల ప్రకారం బయానాను డిపాజిట్ చేయవలెను.
అత్యధిక మరియు గెలుపొందిన బిడ్డరు అదేరోజుల లేదా వేలం తర్వాత రోజున బిడ్ మొత్తం (బయానా మొత్తం కలిపి) లో 25% చెల్లించాలి. గెలుపొందిన బిడ్డరు వేలం తర్వాత రోజులోగా బిడ్ మొత్తంలో 25% చెల్లించుటలో విఫలమైనచో బయానా మొత్తాన్ని జప్తుచేసుకోబడును. బిడ్ మొత్తాన్ని అమ్మకం నిర్ధారణ తర్వాత 15 రోజుల్లోగా చెల్లించాలి. నిర్ణీత సమయంలోగా బిడ్ మొత్తంను చెల్లించుటలో విఫలమైనచో ఇంతకుముందు చెల్లించిన మొత్తాన్ని జప్తు చేయబడును.
అమ్మకం సర్టిఫికేట్ బిడ్ దాఖలు చేయబడిన వ్యక్తి పేరున మాత్రమే జారీచేయబడును, ఏ ఇతర వ్యక్తి/ల పేరున జారీచేయబడదు. రిజిస్ట్రేషన్ ఖర్చులు/స్టాంప్ డ్యూటీ లేదా ఏదేని ఇతర వర్తించు ఖర్చులను గెలుపొందిన బిడ్డరే భరించాలి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధనల ప్రకారం నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించవలెను.

SARFAESI చట్టం, 2002లోని రూల్ 8(6) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేదీలోగా ఈ తేదీ వరకు వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో సహా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించాల్సిందిగా రుణగ్రహీత/హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది, లేనిచో సదరు ఆస్తి వేలం వేయబడును/విక్రయించబడును మరియు ఏవేని మిగిలిన బకాయిలు వడ్డీ మరియు వ్యయాలతో రాబట్టుకోబడును.

తేది: 22-01-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: నిజామాబాద్ చీఫ్ మేనేజర్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రమాబాయి అంబేద్కర్‌కు నివాళి

ఆర్మూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో రమాబాయి చిత్రపటం వద్ద నివాళుర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

ఆర్మూర్‌టౌన్/బోధన్ రూరల్, ఫిబ్రవరి7: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ జయంతి నిర్వహించారు. దళిత సంఘాల సీనియర్ నాయకుడు పింజా అశోక్, దళిత సంఘాల నాయకులు కొక్కెర భూమన్న, లయన్స్ శేఖర్, వెన్న మోహన్, నీలిమా మమత మాలాజీ,మూల నివాసి తదితరులు పాల్గొన్నారు.
బోధన్ మండలంలోని ఖండ్‌గామ్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షుడు మీసాలే నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ఏర్గట్ల, ఫిబ్రవరి 7: తాళం వేసి ఉన్న నాగేంద్రనగర్ గ్రామంలోని జంగం చిన్న ముత్తెన్న ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున దొంగలు చోరీకి పాల్పడ్డట్లు ఎస్సై రాము తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ముత్తెన్న ఇంటికి తాళం వేసి పక్కనే ఉన్న తన పెద్ద కొడుకు ఇంట్లో నిద్రించాడు. తాళం వేసిన ఇంట్లోకి దొంగలు చొరబడి బీరువాను పగులగొట్టి అందులోని బంగారు ఉంగరం, రెండు వెండి కడియాలు, రూ.వెయ్యి నగదు ఎత్తుకెళ్లారు.

పొల్ద గ్రామంలో..

నవీపేట, ఫిబ్రవరి 7: స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొల్ద గ్రామంలో తాళం వేసిన ఇంట్లో దుండగలు చోరీకి పాల్పడినట్లు ఎస్సై వినయ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. నిజామాబాద్ మండలం పొల్ద గ్రామానికి చెందిన పోతుగంటి ప్రవీణ్‌గౌడ్ జనవరి 31న ఇంటికి తాళం వేసి భార్యా పిల్లలతో కలిసి మామ అంత్యక్రియాలకు హైదరాబాద్‌కు వెళ్లారు. ఈనెల 5న తిరిగి వచ్చారు. ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో ఆందోళనకు గురయ్యారు. ఇంట్లోని బీరువాను ధ్వంసం చేసి అందులోని రూ. 1.40 లక్షల నగదుతోపాటు రెండు తులాల బంగారు ఆభరణాలు, అరకిలో వెండి చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆలయ ప్రారంభోత్సవానికి రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 7: బోధన్ పరిధిలోని నర్సాపూర్ గ్రామస్తులు శుక్రవారం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో కలిశారు. గ్రామంలో నిర్మించి పోచమ్మ ఆలయం ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు.

వార్డుల వారీగా ఓటరు జాబితా

ధర్పల్లి, ఫిబ్రవరి 7 : ఓటర్ల జాబితాను వార్డుల వారీగా సిద్ధం చేస్తున్నామని ఎంపీడీవో బాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గతనెల 31 వరకు ఓటరు కార్డులో మార్పులు, చేర్పులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, దీంతో జాబితాను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

కోటగిరి, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు నేటి నుంచి ఈనెల 12 వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కైసర్‌పాషా తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు ఉంటాయని చెప్పారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

భీమ్‌గల్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

భీమ్‌గల్/వేల్పూర్/ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి7: నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో భీమ్‌గల్, వేల్పూర్ మండల కేంద్రాలతోపాటు, ఆర్మూర్ పట్టణంలో పోలింగ్ కేంద్రాలను శుక్రవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పరిశీలించారు. భీమ్‌గల్‌లోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి వసతులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

పలు పాఠశాల్లో మధ్యాహ్న భోజన నాణ్యతను కలెక్టర్ తనిఖీ చేశారు. బియ్యం, కూరగాయలు, వంటసామగ్రి నిల్వలను పరిశీలించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసిన దుప్పట్లు, కాస్మోటిక్ కిట్లను పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రాజాగౌడ్, భీమ్‌గల్ తహసీల్దార్ షబ్బీర్, ఎంపీడీవో సంతోష్, ఎస్సై మహేశ్, వేల్పూర్ ఎంపీడీవో బాలకిషన్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

అధ్యాపకురాలికి అభినందన



అధ్యాపకురాలిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మోర్తాడ్, ఫిబ్రవరి 7: స్థానిక డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న పద్మకు ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగంలో డాక్టరేట్ రావడంతో శుక్రవారం కళాశాలలో ఆమెను ప్రిన్సిపాల్ పెద్దన్న, అధ్యాపకులు అభినందించారు. గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తూ ఉన్నతస్థాయికి చేరుకోవడం అభినందనీయమన్నారు.

ఉపాధి పని ప్రదేశాల పరిశీలన

ఏర్గట్ల, ఫిబ్రవరి 7 : మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనుల ప్రదేశాలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు రఘువరన్, శరత్ శుక్రవారం మండలంలోని పలు గ్రామల్లో క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి చేయాల్సిన, చేసిన భూములను తనిఖీ చేసినట్లు తెలిపారు. సిబ్బందికి సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. వారి వెంట ఏపీవో వెంకటేశ్, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ముప్కాల్, ఫిబ్రవరి 7: మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన ఆరెపల్లి ఆనంద్ కుటుంబ సభ్యులకు శుక్రవారం రూ.60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు జక్క రాజేశ్వర్, ఎట్టెం మహేశ్, గంగాధర్, రాజ్‌కుమార్, యూత్ అధ్యక్షుడు ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ ఎంఈవోకు అదనపు బాధ్యతలు

రెంజల్,ఫిబ్రవరి 7 : ఎంఈవో ఆంజనేయులుకు ఎడపల్లి ఇన్‌చార్జి ఎంఈవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డీఈవో అశోక్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎడపల్లి ఎంఈవో సాయిలు జనవరి 31న ఉద్యోగ విరమణ పొందారు. ఎంఈవో కట్ట ఆంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

బోధన్ రూరల్, ఫిబ్రవరి 7: సాలూర మండలంలోని సాలంపాడ్ శివారులో పేకాడుతున్న ముగ్గురిని బోధన్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాటస్థావరంపై స్థానిక ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. పేకాడుతున్న వారిని అరెస్ట్ చేసి రూ.12వేల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

ఎస్సారెస్పీ నుంచి కొనసాగుతున్న నీటివిడుదల

మోర్తాడ్, ఫిబ్రవరి 7: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి వివిధ కాలువల ద్వారా యాసంగి పంటలకు నీటివిడుదల కొనసాగుతున్నది. కాకతీయ కాలువ ద్వారా 3500 క్యూసెక్కులు, లక్ష్మీకాలువకు 250, అలీసాగర్ ఎత్తిపోతలకు 360, గుత్ప ఎత్తిపోతలకు 250 , సరస్వతీ కాలువకు 700, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు (80.5టీఎంసీలు) కాగా, శుక్రవారం ప్రాజెక్ట్‌లో 1080.10 అడుగులు (45.161 టీఎంసీలు) నీటినిల్వ ఉన్నది.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

మాక్లూర్, ఫిబ్రవరి 7: ప్రతి ఉపాధ్యాయుడూ విద్యాబోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మానిక్‌బండార్‌లోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయుల ఇంటరాక్టివ్ పానెల్ బోర్డు సాంకేతిక శిక్షణ కార్యక్రమాన్ని ఏఎంవో జీవన్‌తో కలిసి సందర్శించారు. శిక్షణ కార్యక్రమానికి స్టేట్ రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించిన ఘనపురం దేవేందర్ ఉన్నత పాఠశాలలో ప్రవేశపెట్టిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను ఎలా వినియోగించుకోవాలో వివరించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
5-6-507/11, హైదరాబాద్ రోడ్, ద్వారకా నగర్, నిజామాబాద్-503001.

REF No: RON/CRLD/98/2024-25 తేది: 28/01/2025

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)}

రుణగ్రహీత: 1. **శ్రీ సిర్న వెంకట రమణ, తండ్రి సిర్న రామలింగం,** ఎ) ఇ.నం. 6-9-79, నామ్‌దేవ్‌వాడ, 3 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన, నిజామాబాద్, సుభాష్‌నగర్ – 503002. బి) ఇ.నం. 6-8-15/బి, నామ్‌దేవ్‌వాడ, నిజామాబాద్, తెలంగాణ–503002. సి) ఇ.నం. 3-9-419, S.B.H. చౌక్, ఆదిలాబాద్, తెలంగాణ – 504001.
సహ-దరఖాస్తుదారు:- 2) **శ్రీమతి సిర్న పల్లవి, భర్త శ్రీ సిర్న వెంకటరమణ,** ఎ) ఇ.నం. 6-9-79, నామ్‌దేవ్‌వాడ, 3 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన, నిజామాబాద్, సుభాష్‌నగర్ – 503002. బి) ఇ.నం. 6-8-15/8, నామ్‌దేవ్‌వాడ, నిజామాబాద్, తెలంగాణ–503002. సి) ఇ.నం. 3-9-419, S.B.H. చౌక్, ఆదిలాబాద్, తెలంగాణ – 504001. డి) ఇ.నం. 3-3-480/1, గాయత్రి నగర్, నిజామాబాద్, తెలంగాణ – 503001.
కో-ఆబ్లిగెంట్/ గ్యారంటార్: 3. **శ్రీ సిర్న మహేష్, తండ్రి సిర్న రామలింగం,** ఎ) ఇ.నం. 6-9-79, నామ్‌దేవ్‌వాడ, 3 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన, నిజామాబాద్, సుభాష్‌నగర్–503002, బి) ఇ.నం. 3-3-480/1, గాయత్రి నగర్, నిజామాబాద్, తెలంగాణ–503001.
సర్/ మేడమ్,
విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు, బకాయిపడిన మొత్తము రాబట్టుకొనుటకు శ్రీ సిర్న వెంకటరమణ, తండ్రి శ్రీ సిర్న రామలింగంకు చెందిన ఆస్తి యొక్క విక్రయం.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ రోడ్ బ్రాంచ్, 5-6-507/11, హైదరాబాద్ రోడ్, ద్వారకా నగర్–503003, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ సెక్షన్ 13(2) ప్రకారం 13.09.2024 తేదీన సెక్యూర్డ్ క్రెడిటార్ డిమాండ్ నోటీసును అందించారు. అందులో నిర్దేశించిన సమయం, నిర్ణీత వ్యవధిలోగా మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున అధీకృత అధికారి 03.01.2025న సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6/8 తో చదవబడే చట్టంలోని సెక్షన్ 13(4) కింద సురక్షితమైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. అందుకని, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ విధానం ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్‌ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి. కాబట్టి, మీరు బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు సేల్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులను చెల్లిస్తే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్న విధంగా మీరు మీ ఆస్తిని రీడీమ్ చేసుకోవచ్చును.

స్థిరాస్తి వివరణ

నిజామాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో నిజామాబాద్, గాయత్రీనగర్ వద్ద ఉన్న విస్తీర్ణం 147.50 చ।। గజాలు లేదా 123.32 చ।। మీటర్ల సర్వే నం. 795 లో ప్లాట్ నం.4లో నిర్మించబడిన, MPL నం. 3-3-480/1 ప్రస్తుత RCC రూఫ్డ్ రెసిడెన్షియల్ ఇల్లు యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ప్లాట్, దక్షిణం: ప్లాట్ నం.05, తూర్పు: ప్లాట్ నం.1, పడమర: 20'-0" వెడల్పు రోడ్డు. పైన తెలిపిన ఆస్తి **శ్రీ సిర్న వెంకటరమణ, తండ్రి శ్రీ ఎస్. రామలింగం** కి చెందినది మరియు ఇది ఫ్రీ హోల్డ్ ఆస్తి.

తేది: 08.02.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: నిజామాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా